విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 140 | మంగళవారం 22. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## స్పీకర్‌ను దూషించిన కేసు.. తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దూషించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వారిని అరెస్టు చేయొద్దంటూ గతంలో నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను తాతా మధు, నవీన్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని చెప్పారు. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

## కాంగ్రెస్ భూ దందా?

ట్రాన్స్‌జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్:(తెలంగాణ వాణి) తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ లకు చెరో 8 ఎంపీ స్థానాలు ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ హరీష్ రావు ప్రైవేటు ప్రాపర్టీపై దాడి చేయడానికి వెళ్లారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి మిగతా 2లో..

## అమెరికా-ఇరాన్ యుద్ధం రూ.4 లక్షల కోట్ల ఖర్చు



అమెరికా, సెప్టెంబర్ 20 : అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేని పరిస్తితి. ఈ యుద్ధం అమెరికాకు ఆర్థిక భారంగా మిగిలింది. ఈ యుద్ధం కోసం ట్రంప్ ప్రభుత్వం చేసిన వ్యయం 45.1 బిలియన్ డాలర్లుగా తేలింది. అంటే మన కరెన్సీలో రూ.4.32 లక్షల కోట్లు అని ట్రంప్ ప్రభుత్వం యూఎస్ కాంగ్రెస్‌కు తెలిపింది. దాదాపు ఏడు నెలల నుంచి సాగుతున్న ఈ యుద్ధం కోసం అమెరికా మిగతా 2లో..

## 25న మహాగణపతి నిమజ్జనం



- ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం
- శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు
- అనంత చతుర్దశి రోజున నిమజ్జనం

02

# చాలా ఖరీదైన ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం

## రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

- అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా ఇస్తాం
- రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు పత్రాలు పంపిణీ
- "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు.
- అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు.
- గత ప్రభుత్వం నగరానికి దూరంగా.. ప్రజలు ఉండలేని చోట ఇళ్లు నిర్మించింది.
- మేం రద్దీగా ఉండే, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి, ఇళ్లు ఇస్తున్నాం.
- పేదలయితే చాలు.. ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు మంజూరు చేస్తున్నాం.
- వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం"
- ఎల్3 కేటగిరీలో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభించినవారికి ప్రత్యేక అనుమతి
- ఎల్3లో ఉన్నప్పటికీ.. బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు మంజూరు




## అక్టోబర్ 20 నుంచి అమల్లోకి భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ: గోయల్



దిల్లీ: భారత్- న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అక్టోబర్ 20 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఇది ఇరుదేశాల మధ్య పెట్టుబడులు, వ్యాపార సంబంధాలు మెరుగుపడేందుకు దోహదం చేస్తుందన్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య ఏప్రిల్ 27 ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపైనా ఎలాంటి సుంకం ఉండదు. అంతేకాకుండా రానున్న 15 ఏళ్లలో న్యూజిలాండ్ 20 బిలియన్ యూఎస్ డాలర్ల మేర భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఒప్పందం మార్గం సుగమం చేస్తుందని గోయల్ తెలిపారు."న్యూజిలాండ్‌తో మరింత బలమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు భారత్ నిబద్ధతతో వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 20న దసరా సందర్భంగా భారత్- న్యూజిలాండ్ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ప్రారంభం కాబోతోంది" అని గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం భారత్‌లోని వ్యవసాయ ఉత్పాదకతపైనా ప్రభావం చూపిస్తుందని, న్యూజిలాండ్ సాంకేతికత భారతదేశపు అవసరాలను, పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరేలా ఈ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం: జూపల్లి

హైదరాబాద్ తెలంగాణ వాణి)



జూరాల: జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు ( అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు. వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు."కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు. పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం. ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. వచ్చే సీజన్‌కు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం" అని అన్నారు.

# నోటిఫికేషన్లు లేక, పోటీ పరీక్షల జాప్యం

- ఉద్యోగం, ఉపాధి లేక నిరుద్యోగుల ఆందోళన
- ప్రైవేటు రంగంలో సైతం నిరుత్సాహమే
- ఉన్నత చదువుల కోసం గ్రామాలు, జిల్లాలు వదిలి మహానగరానికి పయనం
- డిగ్రీలు, పిజీలు, పీహెచ్డీలు పొందిన కొలువులు లేవు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం కేటాయించిన బ్యాక్ లాగ్ పోస్టులు చాలాకాలంగా ఖాళీ
- వయో పరిమితితో నిరుద్యోగుల్లో ఆందోళన, మానసిక వేదన

**సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్ టి.ఎన్ రమేష్)**
ఒక అంతర్జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీలు, పిజీలు జీలు ఉన్న యువతకు కొలువులు లేవు.

నిరుద్యోగులను నాయకులు, అధికారులు విస్మరించారని ఆ సంస్థ తెలియజేసింది. తెలంగాణ వాణి వివిధ యూనివర్సిటీల లోని,(పోటీ పరీక్షల) కోచింగ్ సెంటర్లలోని, నిరుద్యోగులను, పలకరించగా, వారి మనోవేదన ఈ విధంగా ఉంది. ఉన్నత చదువులు చదివిన సరైన ఉద్యోగం, ఉపాధి దొరకక పోవడం వలన యువత తీవ్ర నిరాశకు లోనవుతున్నది. దేశవ్యాప్తంగా విద్యావంతులైన యువతలో, నిరుద్యోగశాతం తీవ్రంగా పెరుగుతోందని పలు అంతర్జాతీయ సంస్థలు ఇచ్చిన నివేదికల ఆధారంగా, నిరుద్యోగులు వారి బాధలను స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు, నాణ్యమైన విద్య మరియు ఆధునిక మార్కెట్ కు అవసరమైన నైపుణ్యాలు, (ంఎఅశ్రీశ్రీం) అందకపోవడంతో, పట్టణ ప్రాంతాలకు వెళ్లి నైపుణ్యంతో కూడిన మెరుగైన విద్యను అభ్యసిస్తున్నారు. ఉన్నతమైన మార్కులతో డిగ్రీలు పీజీలు పొందిన, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు.

### బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ నిలిచిపోవడం

సామాజిక అసమానతలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ విద్యార్థుల పట్ల శాపంగా మారాయి అని, అంతర్జాతీయ నివేదికలు సైతం పేర్కొన్న విషయాన్ని నిరుద్యోగులు గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారిన, బ్యాక్ లగ్ పోస్టులు నిలిచిపోవడం, వారి తల్లిదండ్రులు కన్న కలలు, విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.

### డిగ్రీలు, పిజీలు, పీహెచ్డీలు ఉన్న యువతకు కొలువులు లేవు

తెలంగాణ మారుమూల పల్లెల నుండి, వివిధ జిల్లాల నుండి, రాజధాని హైదరాబాద్ కు వచ్చి, ఉన్నత చదువులు చదివిన, సరైన ఉద్యోగం, ఉపాధి దొరకక పోవడం వల్ల యువత తీవ్ర నిరాశకు గురవుతున్న తీరు రోజురోజుకు, యువతలో నిరుద్యోగ శాతం పెరిగిపోతుంది. ఇది నిరుద్యోగ యువత ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తుంది అని అంటున్నారు నిరుద్యోగులు, పలువురు ప్రొఫెసర్లు.

### ప్రైవేటు రంగంలో స్థానిక యువతకు ప్రాధాన్యత లోపం

హైదరాబాద్ మహానగర చుట్టుపక్కల, ఐటి, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, గ్రామీణ వెనుకబడిన వర్గాల యువతకు, అందులో అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి అని, నిరుద్యోగుల ద్వారా తెలుస్తోంది.

### చట్టాల అమలుపై డిమాండ్

ప్రైవేటు కంపెనీలలో తెలంగాణ యువతకు 75% ఉద్యోగాలు కల్పించాలని, డిమాండ్లపై అంతర్జాతీయ మీడియా సంస్థలు పలు కథనాలు రాసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, నిరుద్యోగ యువత తప్పకుండా తెలంగాణ నిరుద్యోగులకు, ప్రతి ప్రైవేటు కంపెనీలో, ఐటీ సెక్టార్లలో 75% వాటా కేటాయించాలని, నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ఈ విధమైన చట్టాన్ని అమలుపరచాలని, విద్యార్థులు, స్కాలర్స్, నిరుద్యోగులు కోరుతున్నారు.

### నోటిఫికేషన్ల జాప్యం, పోటీ పరీక్షల వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ(శీబ), అశోక్ నగర్, దిల్సుఖ్నగర్, అమీర్పేట్ వంటి ప్రాంతాలలో గ్రూప్స్ (స్త్రతీశీబజూ – 1, 2, 3, 4 ) మరియు ఇతర పోటీ పరీక్షల అభ్యర్థులు, ప్రభుత్వ నోటిఫికేషన్ల కోసం, ఏళ్ల తరబడి పరీక్షల నిర్వహణ, ఉద్యోగాల సంఖ్య పెంపు కోసం, ఆందోళన చేస్తున్నారు. ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది.

### వయో పరిమితి ఆందోళనలు

ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం కావడం వల్ల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయే ప్రమాదంలో పడుతున్నారు. చాలా కాలం పాటు కోచింగ్ సెంటర్లలో ఉంటూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తాజా ప్రభుత్వ చర్యలు(సెప్టెంబర్ 2026 అప్ డేట్)

తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగంలో నిరుద్యోగం తగ్గించేందుకు మరియు వెనుకబడిన వర్గాలకు భరోసా ఇచ్చేందుకు కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకోంది.

### రాజీవ్ యువ వికాసం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి దశ కింద యువతకు స్వయం ఉపాధి కోసం ? లక్ష వరకు ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించింది. కానీ పెరుగుతున్న ధరలతో పోలిస్తే, ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలు ఏ వ్యాపారానికి పెట్టుబడిగా సరిపోవని పలువురు నిరుద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వపరంగా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కోరుకొని గ్రామాలు వదిలి మహానగరానికి వచ్చి డిగ్రీలు చేత పట్టుకొని, తిరిగి మళ్ళీ గ్రామాల్లోకి వెళ్లి లక్ష రూపాయలతో వ్యాపారాలు చెయ్యాలా? తల్లిదండ్రులు కన్న కలలు, తమ పై చదువుల కోసం వారు చేసిన అప్పులు, కాస్తో కూస్తో ఉన్న భూములు అమ్ముకున్న దైన్య స్థితిని ఎలా జీర్ణించుకోవాలని, పై చదువులకోరకు, కోచింగ్ ల కొరకు హాస్టల్ల కొరకు, లక్షలాది రూపాయలు ధారపోసి, ఇప్పుడు నిరుద్యోగభారంతో, తమ గ్రామాలకు వెళ్లేదెలా అంటూ వాపోతున్నారు నిరుద్యోగ యువత. ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు తీసుకొని ఏ వ్యాపారం చేయాలో, ఏం మొహం పెట్టుకొని బ్రతకాలో, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే చెప్పాలని నిరుద్యోగ యువత భావోద్వేగానికి లోనవుతున్నది. ఏది ఏమైనా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు విద్యార్థులకు, యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, నాయకుల స్వార్థం కోసం యువత భవిష్యత్తును అంధకారం చేయవద్దని, పలువురు సంఘసం స్కర్తలు ప్రభుత్వాలకు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన

### "నిరుద్యోగ భృతి ఇక సరే సరీ"
### మరి ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎప్పుడు?

ఉద్యోగ ఖాళీల భర్తీ ఎప్పుడు? అని బహిరంగంగానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు సమాజంలోని కొందరు ప్రొఫెసర్లు. జెండాల రంగులు మారుతున్నాయి తప్ప, ఎవరు అధికారంలోకి వచ్చిన, నాయకుల తీరు మారడం లేదని విమర్శిస్తున్నారు లెఫ్ట్ పార్టీ నేతలు. ఎన్నెన్నో ఆశలతో ఎదగాలని తపనతో, వృద్ధాప్యంలో తమ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని, దానికై తాము ఉద్యోగం సంపాదించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, ఎన్నెన్నో కలలు కంటూ, యూనివర్శిటీల్లో చేరిన విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందా? లేక ఏదైనా చమత్కారం జరిగి వెలిగే కిరణాలవలే వారి జీవితాలు ప్రజ్వరీల్లుతాయా! వేచి చూడాలి మరి.

## ఇందిరమ్మ ఇల్లు.. ప్రతి కుటుంబానికి త్మగౌరవం : ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి):**
మూడ్‌తండాలో మూడ్ మాలతీ--గోపి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా మాలతీ--గోపి దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోరం సురేందర్, సర్దార్, సంజయ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రవీందర్‌కు స్థానం

**ఘనంగా సన్మానించిన సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్**



**టేకులపల్లి, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం 9వ మైలు తండాకు చెందిన గిరిజన యువకుడు బానోత్ రవీందర్ ప్రతిష్టాత్మక ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన సందర్భంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్యా దేవ్‌సింగ్ నాయక్, రవీందర్ నాయక్, రమేష్ నాయక్, వాసు నాయక్, సురేష్ నాయక్, నరేష్ నాయక్, కిట్టు నాయక్, సందీప్ నాయక్, వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**



వరంగల్ కేంద్రంగా బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును వరంగల్‌లో నిర్మిస్తున్న నూతన విమానాశ్రయానికి నామకరణం చేసి ఆయనకు తగిన గౌరవం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రెవిన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను నరసింహరావు కోరారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు యాసారపు నర్సింహారావు కోరారు. పార్టీలకుఅతీతంగా గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును విమానాశ్రయానికి పెట్టేలా తగిన కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గౌరవెల్లి భూసేకరణకు స్పీడ్ పెంచండి : మంత్రి పొన్నం

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి డిస్ట్రిబ్యూటరీ కాల్వల భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.250 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. రైతులు కూడా భూములు ఇచ్చేందుకు సానుకూలంగా ముందుకు వస్తున్నందున, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

కాల్వల నిర్మాణానికి అవసరమైన టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయినందున, భూసేకరణ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియ వేగంగా జరిగేలా జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే తపాస్పల్లి రిజర్వాయర్ పెండింగ్ భూసేకరణ పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో గౌరవెల్లి డిస్ట్రిబ్యూటరీ కాల్వలు, తపాస్పల్లి రిజర్వాయర్ భూసేకరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ కె. హేమావతి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆర్థికాభివృద్ధికి భద్రగిరి మార్ట్

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**భద్రాచలం, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గిరిజనుల అటవీ, సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి భద్రగిరి మార్ట్ దోహదపడుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించి అటవీ, సేంద్రియ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆధ్వర్యంలో గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు, గిరిజన రైతుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేలా మార్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానికులు




గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి



జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, భద్రగిరి మార్ట్ మేనేజర్ జయరాజ్, విజిలెన్స్ కమిటీ మెంబర్ వెంకటేశ్వర్లు, భద్రగిరి మార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాటి భిక్షమయ్య మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**టేకులపల్లి, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి)**
రాయపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీపీటీఎఫ్ నాయకుడు తాటి భిక్షమయ్య సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం అందుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మూడ్‌తండాలోని ఆయన నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భిక్షమయ్య 40 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఉపాధ్యాయుల సమస్యల



పరిష్కారానికి పోరాడారని నాయకులు గుర్తుచేశారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని, సర్వీస్ బెనిఫిట్స్ త్వరగా అందించాలని కోరారు. కార్యక్రమంలో



టీపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు గుమ్మడి సమ్మయ్య, ధర్మపురి వీరబ్రహ్మాచారి, కోరం సురేందర్, సంజయ్, లక్ష్మయ్య, హరిలాల్, భాగ్యరావు, జోగా రాంబాబు, టీయూసీఐ ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, అధ్యక్షుడు పాయం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేందుకు ప్లాన్ చేయండి.. అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను దీటుగా ఎదుర్కొనేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం ఖైరతాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర ఉన్నతాధికారులతో ఆమె ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై సమగ్రంగా చర్చించి, అవసరమైన చర్యలపై తీర్మానాలు చేయాలని ఆమె సూచించారు.

అన్ని గ్రామాలకు ఒకే రకమైన ప్రణాళిక కాకుండా, స్థానిక అవసరాలు, అందుబాటులో ఉన్న నిధులను బట్టి ప్రాధాన్యతా క్రమంలో పనులను ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదికలైన గ్రామసభలను సద్వినియోగం చేసుకుని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది రాష్ట్రంలో రూ.6,700 కోట్లు ఖర్చు చేస్తున్నామని, తద్వారా ప్రతి పంచాయతీలో



సగటున రూ.50 లక్షల విలువైన పనులు జరిగే అవకాశం ఉందని చెప్పారు. పని కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామాల్లో శాశ్వత సామాజిక ఆస్తులు సృష్టించేలా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఎల్‌నినో నేపథ్యంలో నీటి కొరతను నివారించేందుకు 'జలసిరి' కార్యక్రమాన్ని వేగవంతం చేసి, భూగర్భ జలాల పెంపునకు పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అధికారులు కేవలం కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించడం కాకుండా గ్రామస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారులుగా నియమితులైన వారు రాబోయే రెండు రోజులు కేటాయించిన జిల్లాల్లో పర్యటించి, కింది స్థాయి సిబ్బందికి గ్రామసభలు, ఉపాధి హామీ, జలసిరి పనులపై అవగాహన కల్పించాలన్నారు.

**పర్వతారోహకులకు మంత్రి ఆర్థిక సాయం**

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించనున్న ఆదివాసీ (కోలాం, తోటి తెగల) పర్వతారోహకులను మంత్రి సీతక్క అభినందించారు. ఆసిఫాబాద్ జిల్లా బీమంగోండి గ్రామానికి చెందిన మడవి కన్నిబాయి(31), ఆదిలాబాద్ జిల్లా దూపార్పేట గ్రామానికి చెందిన కాత్లే ఆనంద్ రావు(23) త్వరలో ఎవరెస్ట్ యాత్ర ప్రారంభించనున్నారు. వీరికి మంత్రి సీతక్క వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు. ఆదివాసీ బిడ్డలు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, జీవితంలోనూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

# ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు: మంత్రి పొంగులేటి

, హైదరాబాద్: హైదరాబాద్ మహానగర పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలు తాము నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని పొందేలా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేదలను నగరానికి దూరంగా తరలించకుండా ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

**పేదవాడికి ఆత్మగౌరవంతో కూడిన చిరునామా**

పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని మంత్రి అన్నారు. పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇళ్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు.

**ఉచితంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్**

ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సేల్ డీడ్‌ను ఎలాంటి రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావు లేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగానే ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా ప్రకటించి, అభ్యంతరాలను స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు.

ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు.

ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. విడతలవారీగా ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా నిర్మిస్తున్నారో స్వయంగా పరిశీలించు కోవచ్చని, వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించాలని సూచించారు. నాణ్యతలో లోపాలు కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయాలని, సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇచ్చే గిఫ్ట్ కాదని, పిల్లలకు, భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి అని మంత్రి అన్నారు. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30--40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లను నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ అరటిపూడి గాంధీ, బీసీ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**చిగురుమామిడి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కందితిరుపతి రెడ్డి, సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి సూచించారు. సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణలో మేడికోవర్ హాస్పిటల్, డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారు 500 మంది హాజరయ్యారు. 250 మందికి గుండె, ఈసీజీ, థైరాయిడ్, షుగర్, బీపీ పరీక్షలు, మరో 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్న వారికి త్వరలో ఉచిత ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీరామోజు రాజ్‌కుమార్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్, శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, పెసరు ప్రమీల, అనూష, కోఆర్డినేటర్ ముసిపట్ల సాగర్, కౌన్సిలర్ సందీప్, సదానందం, క్యాంపు కోఆర్డినేటర్ రవి, ప్రేమల, ప్రవంతి పాల్గొన్నారు.

## ఆర్‌టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
అక్టోబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం, అవగాహన సదస్సు పోస్టర్‌ను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్డీవో షర్మిల సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కన్వీనర్ బండ నరేందర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు తిరగమల్ల నాగార్జున, మానకొండూరు నియోజకవర్గ అధ్యక్షులు బల్ల నాగరాజు, నియోజకవర్గ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అక్టోబర్ 7న జరిగే సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మదన్‌రావు మృతికి మోలుగూరి సదయ్య సంతాపం



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
కనగర్తికి చెందిన మాజీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్‌రావు మృతికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య సంతాపం తెలిపారు. ఆయన భౌతికదేహంపై కాంగ్రెస్ కండువా కప్పి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్మీ, రైల్వే శాఖల్లో సేవలందించిన మదన్‌రావు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని సదయ్య గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ సజ్జు, రామంచ రాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఆకినపల్లి వెంకటేష్, మట్ట రాజు, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్



**జగిత్యాల/బుగ్గారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బుగ్గారం మండలం చిన్నాపూర్ ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రొట్టె శ్రీనివాస్ నియమితులయ్యారు. ధర్మపురిలో జరిగిన సమావేశంలో టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆయనకు సంఘ సభ్యత్వం అందించి నూతన బాధ్యతలు అప్పగించారు. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు చెల్లించి, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నాలుగు దరఖాస్తులు

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు అందినట్లు నోడల్ అధికారి, ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. మున్సిపాలిటీకి ఒకటి, ఉపాధి హామీ పథకానికి రెండు, రెవెన్యూ శాఖకు ఒక దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## హామీలు అమలు చేయాలి.. డైవర్షన్ రాజకీయాలు ఆపాలి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే రాజకీయాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు. గతంలో తీసుకొచ్చిన జీవో 76తో పరిష్కరించిన సమస్యలను జీవో 22ఏ పేరుతో మళ్లీ ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ఐత శివకుమార్, బక్కి కిషన్, బీఆర్ఎస్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పశువుల బాపు, మేకల రామస్వామి, బోట్ల పోషం తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణికి తొమ్మిది దరఖాస్తులు



**చిగురుమామిడి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తొమ్మిది దరఖాస్తులు అందాయి. పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని బాధితులు కోరారు. సెల్‌ఫోన్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని నిలిపివేసి, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ ప్రతులు ఆధారంగా రైతులకు యూరియా అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో రామ్మోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రాత్ సుల్తానా, హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, ఏపీఎం రజిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ కోరారు. బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ జలదృశ్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. ఈ నెల 27న బాపూజీ జయంతి సందర్భంగా భారతరత్న ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఆహ్వానం



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెలలో నిర్వహించనున్న జిల్లా యూనియన్ సర్వసభ్య మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేయాలని కోరుతూ ఆహ్వానపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు కాల్వ సురేష్, అగిత రవీందర్, ముక్కెర సదానందం, జిల్లెళ్ల పరశురాములు, దాడి ఆంజనేయులు, బండి మల్లయ్య, నాయకులు గోపు మల్లారెడ్డి, చెన్నబోయిన రవి యాదవ్, పొట్ట శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**చిట్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



నైనపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల లక్ష్మి (30) అదృశ్యమైనట్లు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సెప్టెంబర్ 20న ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన లక్ష్మి తిరిగి రాకపోవడంతో భర్త దేవేందర్ చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సెప్టెంబర్ 21న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన సమయంలో లక్ష్మి ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సుమారు 150 సెం.మీ. ఎత్తు, నలుపు ఛాయ, గుండ్రని ముఖం కలిగి ఉంటుందని పేర్కొన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712658124 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## గణపతి నవరాత్రోత్సవాలకు పటిష్ట భద్రత

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండలంలో గణపతి నవరాత్రోత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రద్దీ నియంత్రణ, ట్రాఫిక్, పార్కింగ్, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి, డిప్యూటీ తహసీల్దార్ మల్యాల పంచాయతీ, ఆర్ఐ రమేష్, కార్యదర్శి శ్యాంసుందర్, సర్పంచులు నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని అధికారులు సూచించారు.

## 119 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీ ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 119 మంది లబ్ధిదారులకు రూ.43.66 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సాయం చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, నాయకులు పొన్నాల సంపత్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## 46 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చిట్యాల మండలం జూకల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1979--80 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రధానోపాధ్యాయుడు గిరగాని కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. 46 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలగొండ సంధ్యారాణి, ఉప సర్పంచ్ అమిర్ సోహేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాజయ్య, పగడాల అయిలయ్య, బండి రాజమౌళి, డి. రామ్‌మోహన్‌లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన విరగంటి రవీందర్‌ను కూడా సత్కరించారు. పాఠశాల పరిశుభ్రత, సౌకర్యాల అభివృద్ధికి దాతల సహకారం అందించాలని వెల్దండి రవీందర్ కోరారు. కవి, రచయిత, గేయ రచయిత మ్యాదరి సునీల్‌ను అభినందించారు. పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## గణేష్ మండపంలో అలకుంట రాజేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
టి.టి.ఎస్. అంతర్గాంలోని శ్రీశ్రీ కొండదేవాలయంలో గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా సోమవారం డీసీసీ కో-ఆర్డినేటర్ అలకుంట రాజేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

## జాల గ్రామంలో ఘనంగా అన్నప్రసాద వితరణ



**రాజాపేట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం జాల గ్రామంలోని ఠాగూర్ కాలనీలో వినాయకుడి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఠాగూర్ బాలాజీ సింగ్--గీతాబాయి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల్లో మహా అన్నదానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (టుడేస్ న్యూస్):**
జమ్మికుంట పట్టణం కొత్తపల్లిలో గరుడ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపెల్లి రాజేశ్వర్ రావు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. యువత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము, బొద్దుల రవీందర్, గరుడ యూత్ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## మోహన్‌రావుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం




**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
మోహన్‌రావుపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక కార్యకర్త బొలిశెట్టి రాజేందర్ సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దికొండ రాజనర్సయ్య, కార్యదర్శి మాసుల అశోక్, కోశాధికారి బండి శశికిరణ్, రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు, సోంబాబు, శేఖర్ మల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు బర్తిపూర్ గ్రామస్తుల వినతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
భూ సమస్యల పరిష్కారం కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బర్తిపూర్ గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్ 376/3లోని స్మశాన వాటిక భూమిని రైతుల కల్లాల కోసం వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని, 376/2లోని ప్రభుత్వ భూమిని డి-1 పట్టా ద్వారా పొందిన విషయాన్ని పరిశీలించి పట్టా రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, ఉపసర్పంచ్ అఖిలేశ్, సాయన్న, దేవాన, సాయి, రమణ, మోహన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
హుస్నాబాద్ పట్టణ, మండల చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంతో పాటు పద్మశాలి, చేనేత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బూర్ల రాజయ్య, పట్టణ అధ్యక్షుడు కోమటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ సత్యనారాయణ, కౌన్సిలర్ కొండ రజిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ, మహిళా విభాగం అధ్యక్షురాలు పంతం కన్యాకుమారి, వడ్డేపల్లి అరుణ, గోలి వెంకటనారాయణ, వడ్డేపల్లి లక్ష్మయ్య, వెల్దండి భాస్కర్, కోమటి నారాయణ, కొండి గణపతి, చిదురాల అశ్విని, పద్మశాలి, చేనేత కార్మిక సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## వైన్‌షాపుల పార్కింగ్‌పై సీపీఐ ఫిర్యాదు




**తిమ్మాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నుస్తులాపూర్--నల్లగొండ రహదారిపై పార్కింగ్ వసతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్‌షాపులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో మల్హోత్ర, ఎక్సైజ్ ఎస్సై సింధులకు వినతిపత్రం అందజేశారు. వైన్‌షాపులకు సొంత పార్కింగ్ లేకపోవడంతో వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారని, దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**రాయికోడ్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చెర్ల రాయిపల్లి గ్రామంలోని బొంగోండేశ్వర్ వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూ వేలం పాట నిర్వహించగా మొదటి లడ్డూను శ్రీశైలం, రెండో లడ్డూను రూ.11 వేలకు ఉప్పరి బాబు దక్కించుకున్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణేష్ మండపం నిర్వాహకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేశుడి నిమజ్జనం నిర్వహించాలి



**మానకొండూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
గణేశుడి నిమజ్జన వేడుకలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం మానకొండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిమజ్జన ఏర్పాట్లపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బండి రాజేశ్వరి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా అజాగ్రత్తకు తావివ్వకుండా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, మానకొండూరు సర్పంచ్ తాళ్ళపల్లి వర్షిణి , మానకొండూరు తహసీల్దార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సిద్ధం




**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఎలాంటి దరఖాస్తులు రాకపోయినా, సమస్యలు తెలుసుకునేందుకు వివిధ శాఖలకు చెందిన 14 మంది మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు అవగాహన కల్పించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# యుక్తితో, నేర్పుగా వ్యవహరించాలి

### ఆతిథ్య ఉపన్యాసంలో భారత-పశ్చిమ ఆసియా విధానంపై కల్నల్ రాజీవ్ అగర్వాల్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 21, (తెలంగాణ వాణి):**
పశ్చిమ ఆసియాతో భారతదేశానికి ఉన్న అనుబంధం ఈనాటిది కాదని, ఎన్నో అంశాలతో ముడిపడి ఉన్న ఈ బంధాన్ని యుక్తితో, నేర్పుగా వ్యవహరించాలని న్యూఢిల్లీకి చెందిన చింతన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ రీసెర్చ్ కన్సల్టెంట్, కల్నల్ రాజీవ్ అగర్వాల్ (రిటైర్డ్) అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి చెందిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కే.ఎస్.పీ.పీ)లో 'ప్రాంతీయ సంఘర్షణ, విచ్ఛిన్నత నేపథ్యంలో భారత పశ్చిమ ఆసియా విధానాన్ని పున:సమీక్షించడం' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు.



పశ్చిమ ఆసియాతో భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న సంబంధాలను కల్నల్ అగర్వాల్ వివరించారు. సాంప్రదాయ సంబంధాల నుంచి ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడి, రక్షణ, అనుసంధానం, భద్రత, ప్రజల మధ్య సంబంధాలను కలిగి ఉన్న బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యానికి జరిగిన మార్పును ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం, కీలక పశ్చిమ ఆసియా దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక ఏకీకరణను, అలాగే నిఘా సమాచార మార్పిడి, సైబర్ భద్రత, అంతరిక్షం, డ్రోన్లు, సముద్ర భద్రత వంటి రంగాలలో అభివృద్ధి చెందుతున్న సహకారాన్ని ఆయన పేర్కొన్నారు.

హోర్ముజ్ జలసంధి యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను కల్నల్ అగర్వాల్ ప్రస్తావిస్తూ, ప్రపంచ ఇంధన సరఫరాలో దాని కీలక పాత్రను, అలాగే ముడి చమురు, ఎల్.ఎన్.జి., ఎల్.పి.జి. కోసం పశ్చిమ ఆసియాపై దేశం గణనీయంగా ఆధారపడి ఉన్నందున, భారతదేశానికి కూడా ఇది ఎంతో కీలకమన్నారు. ఇంధన స్థితిస్థాపకత, అనుసంధానాన్ని బలోపేతం చేస్తూనే, భారత ప్రవాసులు, నావికుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

ఈ ఉపన్యాస ముగింపులో, కల్నల్ అగర్వాల్ పశ్చిమ ఆసియాతో భారతదేశ సంబంధాల కోసం షీల్డ్ ("హ౧×జూణ") ఫ్రేమ్ వర్కును ప్రతిపాదించారు. అవి: భద్రత, మానవత్వమే ప్రథమం, మౌలిక సదుపాయాలు, అనుసంధానం, ఇంధన భద్రత, ఎదురు దెబ్బలను తట్టుకునే శక్తి, వాణిజ్యం, పెట్టుబడుల ద్వారా అనుసంధానాలు, దౌత్యం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిగా ఆయన విశదీకరించారు.



## చింతకింది శ్రీనివాస్‌కు ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ఆర్‌సీ**
): అక్కన్నపేట మండలం అంతకపేట జడ్పీ ఉన్నత పాఠశాల భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు చింతకింది శ్రీనివాస్‌కు ఇన్నోవేటర్ టీచర్ అవార్డు--2026 లభించింది. హైదరాబాద్ హరిహర భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఉత్తమ బోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందుకున్న శ్రీనివాస్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భదావత్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్, సభ్యులు అభినందించారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని శ్రీనివాస్ తెలిపారు.

## గీతంలో జాతీయ పోషకాహార వారోత్సవాలు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో లైఫ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఫుడ్ టెక్నో ఫెస్ట్--2026'తో జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఆహార శుద్ధి సాంకేతికతలు, సమతుల్య పోషకాహారం, ఆహార నిల్వ, ప్రత్యామ్నాయ ప్రోటీన్లు, గట్ హెల్త్ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. మైసూరు సీఎస్ఐఆర్--సీఎఫ్‌టీఆర్ఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, హీూచీజు టెక్నికల్ డైరెక్టర్ దేబాశిష్ మొహంతి ప్రసంగించారు. గీతం విశిష్ట ఆచార్యుడు డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్లు, నమూనాల తయారీ, వినూత్న ఆహార ఉత్పత్తుల అభివృద్ధి పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి. నిహారిక, డాక్టర్ ఎం. సురేంద్ర బాబు పర్యవేక్షించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి సీజీఆర్‌ఎఫ్ లోకల్ కోర్టు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



: విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు సీజీఆర్‌ఎఫ్--1 లోకల్ కోర్టు మంగళవారం అంతర్గాం 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చైర్‌పర్సన్ కే. మాధవరావు ఆధ్వర్యంలో వేదిక కొనసాగుతుంది. విద్యుత్ బిల్లులు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సరఫరా తదితర సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారు. అంతర్గాం, పాలకుర్తి, రామగుండం, మేడిపల్లి (ఎన్‌టీపీసీ) సెక్షన్ల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కే. మాధవరావు కోరారు.

## బీఆర్‌ఎస్ హయాంలో అవినీతిని బయటపెడతాం : మంత్రి అడ్లూరి



**ధర్మారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు తాము ఆరోపిస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అంశాలపై విచారణలు, ఆరోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న కాలంలో వాటిని ప్రజల ముందుకు తీసుకువస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రూప్ల నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, శైలేందర్ రెడ్డి, కొడారి అంజన్న, దాగేటి ఉదయ్, చింతల ప్రదీప్ రెడ్డి, అరిగే లింగయ్య, సంఘ రంజిత్ కుమార్, సోగాల తిరుపతి, అసోద అజయ్ కుమార్, ఎలిగేటి మల్లేశం, వేల్పుల నాగరాజు, తుమ్మల తిరుపతి, ఓరెమ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ అధికారులకు ఘన సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ సరితలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గీత కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెన్షన్‌కు అర్హులైనప్పటికీ గుర్తింపు కార్డులు లేని గీత కార్మికులకు కార్డులు మంజూరు చేయాలని, ఇప్పటికే కార్డులు ఉన్నా ఆన్‌లైన్‌లో నమోదు కాని సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్, మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్, నాయకులు పైడ మల్ల శ్రీనివాస్, బొంగోని ఎల్ల గౌడ్, బుర్ర రాములు గౌడ్, చేపూరి మొగిలి గౌడ్, జక్కు కుమారస్వామి, గీత కార్మికులు పాల్గొన్నారు.

## నల్లంపల్లిలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం

**రాయికోడ్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా నల్లంపల్లి గ్రామంలో సోమవారం 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాధిక యేసయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఒక్కో ఇంటికి ఒక మొక్క నాటి పచ్చని నల్లంపల్లిని నిర్మించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధన్ గోపాల్, ఉపాధ్యాయులు దుర్గారాణి, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సామేల్, మాజీ వార్డు సభ్యుడు నాగయ్య పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయుడు నమిలే భరత్ కుమార్ గౌడ్‌కు సన్మానం

**రాజపేట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నమిలే భరత్ కుమార్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నమిలే మహేందర్ గౌడ్, నాయకులు ఐరేని నవీన్ కుమార్, ఎంఈఓ మనోజ్ కుమార్ మాజీ ఎంఈఓ చందా రమేష్, పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షుడు గౌటే బాలరాజ్, కార్యదర్శి సంపతి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో తీవ్రమవుతున్న కోతుల బెడద




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేకరి):**
ఇబ్రహీంపట్నంలో కోతుల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ జనసమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కోతులు జనావాసాల్లోకి చొరబడి మహిళలు, చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయని, పెంపుడు జంతువులకు కూడా నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. కోతులను పట్టుకుని అడవుల్లోకి తరలించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షుడు కంతి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల గంగారెడ్డి, నాయకులు ఎండీ రిజ్వాన్, కె. హరీష్, ఏ. సురేష్, కస్తూరి భూమేశ్వర్ పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎంఏ ఖలీమ్



**డిండి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డిండి మండల కేంద్రంలోని షాదీఖానాలో ముస్లిం మైనార్టీ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఎంఏ ఖలీమ్, కార్యదర్శిగా ఎండీ షబ్బీర్, ఉపాధ్యక్షులుగా ఎండీ రషీద్, చాంద్ పాషా, సహాయ కార్యదర్శిగా ఎండీ అబ్దుల్, కోశాధికారిగా ఎండీ సోహెల్‌ను ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎండీ నసీర్, ఉపాధ్యక్షుడిగా ఎండీ అవేస్, ఎండీ ఆఫ్నాన్, కోశాధికారిగా ఎండీ మహరాజ్, కార్యదర్శిగా ఎండీ సిరాజ్, సహాయ కార్యదర్శిగా ఎండీ సమీర్‌ను నియమించారు. గౌరవ అధ్యక్షుడు ఎస్.కె. ఉమర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిండి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**శంకరపట్నం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ ఎం. లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ అదృశ్యం

**రాజాపేట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ కోనేటి విజయ్ (31) అదృశ్యమైన ఘటనపై రాజాపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సెప్టెంబర్ 19న భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 20న రాజాపేటకు వచ్చిన విజయ్ తన దుకాణం తాళాలను తమ్ముడు శ్రీరామ్‌కు అప్పగించి పని ఉందని చెప్పి వెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. విజయ్ ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో అతని సోదరుడు శ్రవణ్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తుమ్మనపల్లిలో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**జహీరాబాద్/ఝరాసంగం సెప్టెంబర్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఝరాసంగం మండలం తుమ్మనపల్లి గ్రామ పంచాయతీలో నూతన చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన సోమవారం ప్రారంభమైంది. పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించారు. అర్హులైన వారికి నిబంధనల మేరకు పెన్షన్ అందేలా పరదర్శకంగా పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నజియా అంజూమ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

### ˇ ద్మశాలీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించిన బాపూజీ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి స్ట్రీట్‌లో బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. పద్మశాలి వార్డుకు ప్రధాన మార్గంలో ప్రత్యేక కమాన్ నిర్మించి, మగ్గం వేస్తున్న చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి 'పద్మశాలి మార్క్'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చుంచు రమాదేవి, చింతల శ్రీనివాస్, దిడ్డి రాము, చుంచు శివ, ఉడుత రమేష్, మనోహర్, అరెకాల వీరేశలింగం, పద్మశాలి సంఘం నాయకులు, కులబాంధవులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 26 మంది ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన నేరుగా విన్నారు. సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. భూ ఆక్రమణలు, కుటుంబ, భార్యాభర్తల సమస్యలు, వివిధ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712659973 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఎన్నికల ముఖ్య అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా నోమ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నిర్ణీత గడువులోగా నోటీసులు జారీ చేసి హియరింగ్స్ నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై సమీక్షించారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అక్టోబర్ చివరి వారంలోగా నోటీసులు, పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యల దృష్ట్యా ఆఫ్‌లైన్ డేటా ఎంట్రీకి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ, డీఆర్వో స్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్ రావు, నలంద ప్రియా, మధుసూదన్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను విన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పింఛన్లు, భూ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుతో పాటు ప్లంబింగ్, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను పరిష్కరించినందుకు హ్యాండిక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, డీఆర్‌డీఏ అధికారి రవీందర్.ఏ. ఓ. ఎస్టేర్ వర్ణ,వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కీసరలో ఘనంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

### నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**కీసర, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
: మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కీసర డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణతో పాటు నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జెండా ఆవిష్కరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం






చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కీసర డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ కీసర మండల అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, డీసీసీ కార్యదర్శి నర్సింగ్ రావు, మేడ్చల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజామైనుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలు విన్న ఎస్పీ

### ఫిర్యాదులపై తక్షణ స్పందన.. చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశాలు

**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేఖరి):**
నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, చట్టపరంగా పరిశీలించి బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు



సమీక్షించాలని సూచించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసి, పారదర్శకంగా సేవలందించడం ద్వారా పోలీసు శాఖపై నమ్మకాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. స్పీడ్ బ్రేకర్లు, భద్రతా సూచికలు, లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు అతివేగం, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ ఈ ఏడాది 429 ప్రమాదాల్లో 95 మంది మృతి చెందినట్లు తెలిపారు.

**మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష**

జిల్లాలో ఈ ఏడాది 63 కేసులు నమోదు చేసి 133 మందిని అరెస్టు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 35 మందిని డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలని, మెడికల్ షాపులపై నిఘా పెంచాలని ఆదేశించారు. సమావేశంలో డీసీపీ ఎ. భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నిర్మల్--తానూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తానూర్ మండలంలోని కోలూరు, ఎల్వీ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి పరామర్శించారు. కోలూరులో మాజీ ఉపసర్పంచ్ పూలే లచ్చారెడ్డి అన్న సాయిరెడ్డి కుటుంబాన్ని, ఎల్వీలో శివాజీ పటేల్ అత్తమ్మ, పోశెట్టి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమల్లో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సాగరబాయి రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, గ్రామ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
విఘ్నేశ్వరుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని మాజీ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. బాల్కొండ మండలంలోని ఇత్వర్‌పేట్, జలాల్‌పూర్, కిసాన్‌నగర్, బాల్కొండ గ్రామాల్లోని వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. నిమజ్జనం సందర్భంగా మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ మోహన్ రెడ్డి, సర్పంచ్ సంతోష్, ప్రవీణ్ గౌడ్, కిషన్, గంగాధర్, సంజీవ్, వాజిద్, రవి, తౌడు గంగాధర్, శ్రీను, కపిల్ గారు నగేష్ గారు యుసిప్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు టీఎన్జీవో శుభాకాంక్షలు



**మంచిర్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు జన్మదినం సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. పెండింగ్ వేతన సవరణ, కరువు భత్యం, బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం, సమర్థవంతమైన ఈహెచ్ఎస్ అమలు చేయాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, తిరుపతి, రామ్‌కుమార్, సత్యనారాయణ, నరేందర్, అంజయ్య, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ భవనంలో వినాయకుడిని దర్శించుకున్న శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్‌తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లాలో ఐక్యత, సోదరభావం మరింత పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం నాయకురాలు మంచికట్ల ఆశమ్మ, జిల్లా అధ్యక్షుడు జక్కుల సత్యనారాయణ, కుర్ర రవి, ఆడెల్లు తాలూకా అధ్యక్షుడు ఊషన్న, మాజీ ఎంపీటీసీ నాగన్న, వార్డు కౌన్సిలర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపీ ఓసీపీలో నూతన షావల్ ప్రారంభం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఆర్కేపీ ఓసీపీ)లో రూ.58 లక్షల వ్యయంతో సమకూర్చిన నూతన షావల్ యంత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. ప్రాజెక్ట్‌ను త్వరలో పూర్తిస్థాయిలో ప్రారంభించనున్న నేపథ్యంలో ముందస్తు పనులు, డంప్‌యార్డ్ తదితర ప్రాంతాల్లో భూమి పనుల కోసం ఈ యంత్రాన్ని వినియోగించనున్నట్లు జీఎం తెలిపారు. ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయడంలో షావల్ కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంపల్లిలో గణేశ్ మండపాన్ని పరిశీలించిన పోలీసులు



**నాగారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లిలో జై మాతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సోమవారం పోలీసు అధికారులు పరిశీలించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, కీసర ఇన్‌స్పెక్టర్ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ శివశంకర్, ఎస్ఐ అనిల్ పాల్గొన్నారు.

## వెంచర్ల అనుమతులపై పూర్తి వివరాలు ఇవ్వాలి




**భీమారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
భీమారం మండల పరిధిలో కొనసాగుతున్న వెంచర్లకు సంబంధించిన అనుమతులు, నిబంధనలపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని మండల పౌరుడు మంతెన సమ్మయ్య కోరారు. ఈ మేరకు ప్రజాపాలన కార్యక్రమం నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ని అధికారిక వెంచర్లు ఉన్నాయో, వాటి పేర్లు, గ్రామాలు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, డీటీసీపీ అనుమతి వివరాలను వెల్లడించాలని కోరారు. అలాగే అనుమతి సంఖ్య, గ్రామ పంచాయతీ ధ్రువీకరణ తేదీ, వెంచర్లలో నిబంధనల ప్రకారం రహదారులు, పార్కులు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, ఇతర మౌలిక వసతులు ఉన్నాయా అనే వివరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.కొన్ని వెంచర్లను డీటీసీపీ లేఅవుట్లుగా పేర్కొంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వాటి వాస్తవ పరిస్థితిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని సమ్మయ్య కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్లు, అనధికారికంగా ప్లాట్ల విక్రయాలు జరుగుతున్న ప్రాంతాలు ఉంటే వాటిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను కూడా ప్రజావాణి ద్వారా అందించాలని విజ్ఞప్తి చేశారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## గణేష్ నగర్‌లో ఘనంగా మహా అన్నదానం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామకృష్ణాపూర్ గణేష్ నగర్‌లోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. మండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు లెల్ల లత--అశోక్, దొంతమల్ల ఉషారాణి--రమేష్, దొంతమల్ల లావణ్య--శ్యామ్, కోలా లక్ష్మి--బానయ్య, వేల్పుల సరిత--రాజు, వేల్పుల పోషమ్మ--ఉషయ్య, వనపర్తి ప్రశాంతి--ప్రవీణ్, పొన్న మౌనిక--సాయికుమార్, ముత్యాల భాగ్యలక్ష్మి--శేఖర్, పాక శైలజ--వేణుగోపాల్, అందుగుల శ్వేత--రఘు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ గణేష్ మండలిలో బాజిరెడ్డి జగన్ పూజలు



**నిజామాబాద్ సిటీ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
ఈస్ట్ బ్యాంక్ కాలనీలోని శివాజీ గణేష్ మండలి గణనాథుడిని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాజిరెడ్డి జగన్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలి ఆరో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు జగన్‌ను శాలువాతో సన్మానించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను యువత, చిన్నారులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ నాల్గవ డివిజన్ నాయకుడు మల్లెపూల నరసింహచారి, అరుణ్, భరత్, ధనుష్ రెడ్డి, వెంకటేష్, సిద్ధార్థ్, స్వరణ్, సంకిర్థ్, చరణ్, కార్తికేయ, సుప్రీత్, సుశ్రీత్, కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేఖరి)**
ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట దర్గా పీఏసీఎస్ చైర్మన్‌గా గంగుల శ్రీనివాస్ రెడ్డి



**హనుమకొండ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి టౌన్)**
కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా గంగుల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చి సేవలందిస్తామని తెలిపారు. రైతులకు సొసైటీ ద్వారా అందాల్సిన సేవలు సకాలంలో అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామారెడ్డి, హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మన్ పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జక్కుల సదానందం, కర్ర హరీష్ రెడ్డి, వస్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నిజామాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజుతో కలిసి సమీక్షించారు. అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం తక్షణమే చెల్లించాలని, రైతులతో చర్చించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. 2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పెండింగ్ భూసేకరణపై వారానికోసారి సమీక్షించాలని సూచించారు. సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులకు రూ.2,514 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావు, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నవీన్ కుమార్ యాదవ్

**వనపర్తి : సెప్టెంబర్ 21, (తెలంగాణ వాణి ప్రతినిధి)**



వనపర్తి జిల్లా శ్రీరంగాపూరం కు చెందిన టీ. భగవంతు యాదవ్ కుమారుడు టీ. నవీన్ కుమార్ యాదవ్ హైదరాబాద్ లోని నోవా కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు.తమ కుమారుడు ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రుల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించి వైద్యురాలిగా సమాజానికి సేవలు అందించాలని పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి ఆకాంక్షించారు.

## అండర్ పాస్ సమస్య కోసం యువ నేత ముందడుగు



**నకిరేకల్ : సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పరిధిలోని కట్టంగూర్ హైవే కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో బిజెపి యువ నాయకుడు కోమటి నరసింహ కట్టంగూర్ ప్రజల సమస్య మేరకు హైదరాబాద్ లోని హైవే హెడ్ ఆఫీస్ కు వెళ్లి కట్టంగూర్ కు సంబంధించిన అండర్ పాస్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అతి త్వరలో పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్నూరు రవీందర్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి



**వనపర్తి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అడ్వకేట్ మున్నూరు రవీందర్‌కు టికెట్ కేటాయించాలని వనపర్తి జిల్లా బీజేపీ నాయకులు రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేసిన ఆయన సేవలను గుర్తించి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి నగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వాజ్‌పేయి నగర్‌లో కట్టా సాంబయ్య, కట్టా దుర్గారావు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడో రోజు ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేపట్టగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లడ్డూలు, పెన్నులు, నోటుపుస్తకాల వేలంపాటకు విశేష స్పందన లభించింది. లడ్డూలు రూ.4,801, రూ.4,201కు, నోటుపుస్తకాలు గరిష్ఠంగా రూ.1,001కు వేలం వెళ్లాయి. ఉత్సవాలను విజయవంతం చేసిన భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈదులనాగులపల్లిలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

**తెల్లాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఈదులనాగులపల్లిలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు తెలిపారు. గ్రామ పరిధిలోని కుమ్మరి కుంట చెరువులో నిమజ్జనానికి విద్యుత్ లైట్లు, క్రేన్ తదితర సౌకర్యాలను పోలీస్ శాఖ, బీడీఎల్ భానూర్, సీఎంసీ అధికారుల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతర చెరువుల్లో ప్రత్యేక ఏర్పాట్లు లేనందున కుమ్మరి కుంటలోనే నిమజ్జనం నిర్వహించాలని ఉత్సవ కమిటీలు భక్తులకు సూచించాయి.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బడుగు లక్ష్మణయ్యతో పాటు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని బాపూజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, బడుగు మోహన్ బాబు, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు పస్తం గంగారాములు, గుణం వెంకటేశం, కట బత్తిని భీమయ్య, గోశిక శ్రీకాంత్, బడుగు జయప్రకాష్, కర్నాటి శ్యాము, గోశిక పాండు, గుర్రం రవీందర్, డా. వేముల నర్సింహ, రాపోలు శ్రీరాములు, ప్రభాకర్, బడుగు బాలరాజు, పాపని రామకృష్ణ, గోశిక ధనుంజయ్య, కందగట్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సహస్ర దీపారాధన



**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్ కాంప్లెక్స్‌లో ద్వాదశ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సహస్ర దీపారాధనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి దీపారాధన, ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ పాల్గొన్నారు. దీపారాధనతో ప్రజలకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ వ్యాపారస్తులు, గోషిక కరుణాకర్, బద్దం లింగారెడ్డి, గోశిక పాండు, మసరం యాదగిరి, లోక విష్ణు, గోలి యాదగిరి, ములుగు లక్ష్మయ్య, దొంత మల్లేశం, కర్నాటి శ్యామ్, మాజీ ఎంపిటిసి గోశిక సుమతి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనానికి మున్సిపల్ ఏర్పాట్లు




**నిర్మల్--భైంసా, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి తెలిపారు. ప్రధాన రహదారుల గుంతలు పూడ్చి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని చెప్పారు. గడ్డన్నవాగు ప్రాజెక్టు వద్ద ప్రత్యేక లైటింగ్, భారీ విగ్రహాల కోసం క్రేన్, పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు భక్తులు, మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లింగయ్య,వైస్ చైర్మన్ మీర్జా ఇద్రీస్ బెగ్, కౌన్సిలర్లు ప్రవీణ్, వాసు, సుభాష్, శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి సౌండ్ బాక్స్‌లకు అనుమతి కోరిన కాంగ్రెస్




**ఆర్మూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
గణేష్ నిమజ్జన శోభాయాత్రలో సౌండ్ బాక్స్‌లకు అనుమతి ఇవ్వాలని ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి, సీఐ సత్యనారాయణగౌడ్‌కు వినతిపత్రం అందించారు. రెండు టాప్‌లు, ఒక బేస్‌కు అనుమతి కోరగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గొనె రఘు, కౌన్సిలర్లు నర్మె నవీన్, గుపాల భూపెందర్, తాటి హన్మాండ్లు, గంగాధర్ గౌడ్, నాయకులు బాబ్యూ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 111 ఫిర్యాదులు



**నిజామాబాద్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 111 ఫిర్యాదులు అందాయి. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ట్రైనీ ఆర్డీఓ సందీప్ అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

## ఉప్పర సంఘానికి సౌండ్ సిస్టం అందజేత

### 8వ వార్డు కౌన్సిలర్ సిద్ది శ్రీధర్‌కు అభినందనలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పర సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సిద్ది శ్రీధర్ సౌండ్ బాక్స్, యాంప్లిఫైయర్ అందజేశారు. వార్డులో ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉంటూ, ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కౌన్సిలర్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్‌లో అల్పాహార కార్యక్రమం



**తెల్లాపూర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభమైంది. ప్రభుత్వ మెనూ ప్రకారం దోశ, మిల్లెట్ ఇడ్లీ, పూరీ, బోండా, ఉప్మాతో పాటు వారంలో మూడు రోజులు పాలు, మిగతా రోజుల్లో రాగిజావ అందించనున్నారు. పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత, చురుకుదనం మెరుగుపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## లక్కారంలో మెగా హెల్త్ క్యాంప్

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వైద్య సలహాలు, సూచనలు అందించారు. యునాని వైద్యాధికారి రోజీ మేరీ, ఫార్మసిస్ట్ సరిత, నేచురోపతి నిపుణురాలు అశ్విని, యోగా శిక్షకులు ఝాన్సీ, సాత్విక్ పాల్గొన్నారు. యోగా, సమతుల్య ఆహారం, ప్రకృతి ఆధారిత ఆరోగ్య పద్ధతులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రోజీ మేరీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బిక్కు నాయక్ , గోపాల్ రెడ్డి, నారాయణరావు, నరసింహారెడ్డి మరియు స్థానిక ప్రజలు పాల్గొని వైద్యుల సలహాలు, సూచనలు పొందారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరం



**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని సమగ్ర శిక్ష, అలింకో సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించి, పిల్లలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఐదు మండలాల నుంచి 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు బత్తుల జయమ్మ దాస్ గౌడ్, దేప రమ్యరాజు, పాక చిరంజీవి, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, బద్రి గాలయ్య, పిల్లలమర్రి మధుసూదన్, ఎంఈఓ గురువారావు, పెసరు లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గుగులోత్ భద్రమ్మ, ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలు, అలింకో ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం అమలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి



**వనపర్తి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మద్యపాన నిషేధం అమలు చేసి ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమాన్ని కాపాడాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇంచార్జీ కొమ్ము‌వారి మస్తాన్ మాదిగ కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 2న నిర్వహించే వనపర్తి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మద్యం కారణంగా కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కొంటున్నాయని, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి వ్యసన విముక్తి కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గంధం గట్టయ్య, కేశపోగు కేశవులు , ఎంఎస్ఎఫ్ వనపర్తి కో-ఇంచార్జీ మీసాల గణేష్ , ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు పుట్టపాగ అజయ్ , స్టాలిన్ కుమార్ , గంధం రాజా , మహిళా నాయకులు, ఎం ఎం ఎస్ నాయకురాలు ప్రమీల , అనంతమ్మ , రత్నమ్మ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,( సెప్టెంబర్ 21)**
: తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు,త్యాగాలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా సోమవారం హంటర్‌రోడ్డులోని బీసీ హాస్టల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా,తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా ప్రజల కోసం పోరాడారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాణాల మహేందర్, కొడకండ్ల సదాంత్, భీమ్‌రాజ్, పరవస్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకం

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( సెప్టెంబర్ 21) :**
న్యాయ వ్యవస్థ మనుగడ న్యాయవాదుల భుజాలపైనే ఉందని తెలంగాణరాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం పోస్టల్ కాలనీలో ఎంఏ లీగల్ సర్వీస్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. న్యాయవాదులు నిస్వార్థంగా సేవలందించాలని, కొత్తగా వృత్తిలోకి వచ్చేవారు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వరంగల్ బార్ అధ్యక్షుడు చకీలం ఉపేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. ఎంఏ లీగల్ సర్వీస్ వ్యవస్థాపకుడు, సీనియర్ న్యాయవాది మహమ్మద్ అఖిల్ పాషా



మాట్లాడుతూ న్యాయవాద వృత్తి పవిత్రమైనదని అన్నారు. కార్యక్రమంలో కొత్త రవి, కుమార్, రాజ్‌కుమార్, దినేష్, నిఖిల్, గజ్జెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక డా. సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం



**వనపర్తి, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, హైదరాబాద్--రంగారెడ్డి జిల్లాల మానవ హక్కుల అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పౌర సన్మానం నిర్వహించారు. ప్రజా సమస్యలు, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, రిటైర్డ్ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పిచ్చయ్య, రిటైర్డ్ ఆర్మీ అధికారి నాగభూషణం రావు, హుబ్లీ విశ్వనాథం, సత్యనారాయణరాజు, ఆత్మకూరు బద్రీనాథ్, రిటైర్డ్ ఎమ్మార్వో భాస్కర్‌రెడ్డి, యాదగిరి, టీఆర్‌పీ అధ్యక్షుడు విజయ్ యాదవ్, జలంధర్, మారం మహేందర్, ప్రదీప్, జమ్ముల శ్రీనివాస్, విశ్వనాథ్, కృష్ణారావు, నాగేందర్, రామశర్మ, పేపర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఉద్యమ గీతం ఆవిష్కరణ




**ఖమ్మం, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి)**
ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో “చెమట చుక్కే మా ఊపిరి.. మా శ్రమే ఈ ఆసుపత్రికి జీవం” అనే ఉద్యమ గీతాన్ని ఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్రి సైదయ్య, నరేష్ ఆవిష్కరించారు. శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది హక్కులు, భవిష్యత్తు కోసం ఈ పాటను రూపొందించినట్లు ఎస్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి అనిల్‌కుమార్ తెలిపారు. గీత రచయిత మద్దెల మధును నాయకులు అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఏ. ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు చాగంటి నాగమణి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు బత్తుల మమత, ప్రధాన కార్యదర్శి కర్ష జగదీష్, ఉపాధ్యక్షులు రాయల రమ్య, గుగ్గిళ్ల నాగేంద్ర, గుగ్గులోతు శ్యాము, భూక్య సోనీ, సహాయ కార్యదర్శి గద్దల కళ్యాణి, కమిటీ సభ్యులు బి. సత్యవతి, పి. ప్రశాంతి, సీహెచ్. అనిల్, గార్డెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**బూర్గంపహాడ్, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్సీ, ఎస్టీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సారపాకలోని అవినాష్ రెసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో పోడు సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీలను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జాప్యాన్ని నివారించాలని, అట్రాసిటీ కేసుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు పర్యవేక్షించాలని, ఉద్యోగుల పదోన్నతులు, ఇంక్రిమెంట్లలోనూ న్యాయం చేయాలని అన్నారు. హక్కులకు ఆటంకం కలిగించే ఘటనలను కమిషన్ దృష్టికి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మెంబర్స్ రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, నీలాదేవి, సారపాక అవినాష్ రెసిడెన్సి అధినేత పాటి అశోక్, మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు జినుగు దాసు, బొప్పని ప్రభాకర్, కొంగ మహేష్, పాటి బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు భూక్య కృష్ణ, లావుడియా బద్రు, నవీన్, ములకలపల్లి నాగరాజు, మంద కీర్తి కుమార్, చలికాని శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## ఆకలిని తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు : ఎస్సై మేడా ప్రసాద్

### జీసీఏ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: గౌతమీపురం జీసీఏ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. దాతలు పెరుమళ్ల దారుగ, సంధ్య దంపతుల సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై మేడా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ “అన్నదానం మహాదానం.. ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు” అన్నారు. సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని పేర్కొంటూ జీసీఏ యూత్ సభ్యులను అభినందించారు. అనంతరం గణేష్ మండపంలో కుంకుమ పూజ నిర్వహించగా మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు జె.వి. చలపతిరావు




**ఖమ్మం, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రైతులు, కార్మికులు, కూలీలు ఐక్యంగా పోరాడాలని ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు జె.వి. చలపతిరావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలో ఏఐకేఎంఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ రైతు పంటలకు గిట్టుబాటు ధర, ఎంఎస్‌పీకి చట్టబద్ధత, రుణమాఫీ, పంటల బీమా, కరువు సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, పేదల ఆహార భద్రతను కాపాడాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని కోరారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ నాలుగో జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, మామిడాల బిక్షపతి, గైని ఐలయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, ఏనుగు చంద్రారెడ్డి, శంకర్, సైదులు, దేవేందర్, జడ సత్యనారాయణ, ఆదిలక్ష్మి, వై. ప్రకాష్, వెంకటరామిరెడ్డి, ఐఎఫ్టియు నాయకులు అనురాధ, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మంగా, ఎం. గిరి, ఎస్కే కాసిం, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, రమేష్, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శు కిషన్, నాగన్న, ఐ వెంకన్న, జానకి, లక్ష్మక్క, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**తల్లాడ, సెప్టెంబరు 21 (తెలంగాణ వాణి):**
తల్లాడ మండలానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, మండల కాంగ్రెస్ నాయకుడు వెంకట్ నారాయణరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**నకిరేకల్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
నకిరేకల్ మున్సిపాలిటీ మెయిన్‌రోడ్‌లోని కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో శ్రీ దుర్గామాత యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24వ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్, చెవుగొని రమేష్, కొండా ప్రభాకర్, కారే అశోక్, వేణు, సుధీర్ రెడ్డి, సంతోష్, హరీష్, సాయి, శివ, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడిగా జనగాం లక్ష్మణ్



**నర్సంపేట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ ఇండియా) నర్సంపేట పట్టణ అధ్యక్షుడిగా జనగాం లక్ష్మణ్ నియమితులయ్యారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు ఆయనకు నియామక పత్రం అందజేసి అభినందించారు. పట్టణ కార్యదర్శిగా శివ, ఉపాధ్యక్షుడిగా కుమార్, డివిజన్ సలహాదారులుగా రామకృష్ణ గౌడ్, మధు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింత కుమార్ స్వామి నియమితులయ్యారు.

## కుల వివక్షతో స్కావేంజర్‌ను తొలగించారని ఫిర్యాదు



**వనపర్తి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాజానగరం పాఠశాలలో స్కావేంజర్‌గా పదేళ్లుగా పనిచేస్తున్న దళిత మహిళను కుల వివక్షతో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని దళిత సంఘాలు, మాల మహానాడు నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో రాజకీయ జోక్యం, విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై కూడా విచారణ చేపట్టాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కొమ్ము‌వారి మస్తాన్ మాదిగ, గంధం నాగరాజు మాదిగ, మాధరి భోజరాజు, గంధం గట్టయ్య మాదిగ, ధ్యారాపోగు వెంకటేష్, విశ్వంబాబు, కొమ్ము చెన్నకేశవులు, మీసాల నాగరాజు, మచ్చ తిరుపతి మాదిగ, దళిత నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మన్‌గా పింగిళి వెంకట్రామ్ నరసింహారెడ్డి



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మన్‌గా పింగిళి వెంకట్రామ్ నరసింహారెడ్డి నూతన పాలకవర్గంతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేణిగుంట్ల అశోక్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్, 65వ డివిజన్ అధ్యక్షుడు సునీల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

రైతు పథకాలు, మద్దతు ధర, ఎరువులు, పంట రుణాలు తదితర ప్రభుత్వ వ్యవసాయ సేవలు, పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 12 ఏళ్ల నిరీక్షణకు తెర..

## డిసెంబర్‌లో హైదరాబాద్‌కు ఐమాక్స్?




హైదరాబాద్‌లోని సినిమా ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆ శుభవార్త వచ్చేసింది. నగరంలో గత 12 ఏళ్లుగా సరైన ఐమాక్స్ అను భూతి లేదనే వెలితిని తీర్చేందుకు ఎట్టకేలకు అద్భుతమైన అవకాశం రాబోతోంది. చారిత్రాత్మక ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న ఏఎంబీ క్లాసిక్ విక్టరీ ప్రాంగణంలో అత్యాధునిక హంగులతో కూడిన కొత్త ఐమ్యాక్స్ స్క్రీన్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ సరికొత్త ఐమ్యాక్స్ స్క్రీన్ ప్రారంభాన్ని మరింత గ్రాండ్‌గా చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే హాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ విజువల్ వండర్ 'డ్యూన్ పార్ట్ త్రీ' చిత్రాన్ని ఫస్ట్ ఓపెనింగ్ మూవీగా ప్రదర్శించే అవకాశం ఉందనే వార్త సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. అధునాతన లేజర్ ప్రొజెక్షన్ టెక్నాలజీ, అత్యుత్తమ 12-ఛానల్ సౌండ్ సిస్టమ్‌తో రానున్న ఈ స్క్రీన్ సినిమా చూసే అనుభూతినే పూర్తిగా మార్చేయనుంది.

ఇక ఈ సినిమా విశేషాలతో పాటు, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ వరల్డ్ క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' లాంటి భారీ చిత్రాలను ఈ బిగ్ స్క్రీన్‌పై చూస్తే ఆ మ్యాజిక్ వేరే లెవెల్‌లో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. రాజమౌళి తెరకెక్కించే విజువల్ వండర్స్‌ను ఇలాంటి సరికొత్త ఐమ్యాక్స్ స్క్రీన్‌లపై వీక్షించడం ప్రేక్షకులకు నిజంగా అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. మొత్తానికి టాలీవుడ్‌తో పాటు హాలీవుడ్ చిత్రాలను కూడా బిగ్ స్క్రీన్‌పై ఎంజాయ్ చేసే రోజులు వచ్చేయడంతో నగర సినీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# 'కదిరి కాళిదాస్'.. 'కాకా' నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!



మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబం ధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లా డుతూ తన పాత్రకు సంబంధిం చి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన 'కదిరి కాళిదాస్' అలియాస్ 'సత్యం' అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించ బోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజల కోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తార ని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా 'కదిరి కాళిదాస్' రూపంలో ఆయన అసలు నిజ స్వరూపం బట్టబయలవుతుందని సమాచారం. ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు 'అమ్ములు' పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.

ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వరుసగా వెయ్యి కోట్ల కలెక్షన్స్..

## హ్యాట్రిక్ హిట్టుతో సెన్సేషన్.. ఇప్పుడు ఈ హీరోయిన్‌దే జోరు..



సాధారణంగా భారీ బడ్జెట్‌లతో తీసిన సినిమాలు తరచుగా బాక్సాఫీస్ వద్ద విఫలమవుతాయి. దీనికి ఉదాహరణ ఇటీవల విడుదలైన 'టాక్సిక్' సినిమా తీవ్ర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమైంది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన ఈ మూవీ నిరాశపరిచింది. ఆకట్టుకునే కథాంశాలున్న తక్కువ బడ్జెట్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుంది. 5 చిత్రాలలో నటించి, రూ. 1000 కోట్లు వసూలు చేసిన నటి గురించి మీకు తెలుసా? ఆమె మరెవరో కాదు మమితా బైజు. ఆమె ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటున్నాయి. ఆమె నటించిన విడుదలైన చిత్రాలు అభిమానుల నుండి మంచి స్పందనను అందుకుంటున్నాయి.

మమితా బైజు 2017లో విడుదలైన 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో సినీ పరిశ్రమలో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె మలయాళంలో అనేక చిత్రాలలో నటించినప్పటికీ, 'ప్రేమలు' చిత్రమే ఆమెకు మలయాళం దాటి ఇతర భాషలలోనూ మంచి పేరు తెచ్చిపెట్టింది. 'రెబెల్' సినిమా మమితకు తమిళ చిత్రసీమలో ప్రవేశం కల్పించినప్పటికీ, 'డ్యూడ్' ఆమెకు అద్భుతమైన అరంగేట్రాన్ని అందించింది. ధనుష్ నటించిన 'కర' చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఆ సినిమా తర్వాత, ఆమె విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రంలో నటించింది. ఆ తర్వాత, మమిత బైజు 'విశ్వనాథ్ అండ్ సన్స్', 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. బాక్సాఫీస్ వసూళ్ల పరంగా, మమిత నటించిన 'ప్రేమలు' రూ. 130 కోట్లు సంపాదించింది. 'డ్యూడ్' రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. విజయ్ నటించిన 'జననాయకన్' రూ. 300 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్లు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. నివిన్ పాలీ నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' రూ. 300 కోట్లు వసూలు చేసి మలయాళంలో రికార్డు సృష్టించింది. దీంతో మమితా బైజు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన నటిగా గుర్తింపు పొందారు. ఆమె నటించిన చిత్రాలను అభిమానులు కనీస గ్యారెంటీగా ఆదరించారు. ఒక యువ నటిగా మమితా కేవలం మలయాళంలోనే కాకుండా తమిళంలో కూడా బిజీగా ఉండటం గమనార్హం.

# 'జైలర్ 2'లో ఎస్.జే. సూర్య వైలెంట్ ఎంట్రీ..

## 'బోధి' పాత్రతో రజనీకి సరికొత్త సవాల్!




సూపర్‌స్టార్ రజనీకాంత్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ చిత్రం 'జైలర్ 2'. బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన తొలి భాగానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక సంచలన అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. వైవిధ్యమైన నటనతో అలరించే టాలెంటెడ్ నటుడు ఎస్.జే. సూర్య ఈ చిత్రంలో భాగం కాగా, ఆయన పాత్రను పరిచయం చేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ 'సన్ పిక్చర్స్' ఒక అదిరిపోయే క్యారెక్టర్ ప్రోమోను విడుదల చేసింది. వీశీజఱవం ఈ చిత్రంలో ఎస్.జే. సూర్య అత్యంత శక్తివంతమైన, స్టైలిష్ షేడ్స్ ఉన్న 'బోధి' అనే పాత్రలో కనిపించబోతున్నారు. విడుదలైన ప్రోమోలో ఆయన లుక్స్, కారు దిగి వచ్చే స్టైల్, బాడీ లాంగ్వేజ్ మరియు స్వాగ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సోషల్ మీడియాలో ఈ ప్రోమో ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలిచింది. రజినీకాంత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్.జే. సూర్య విలన్‌గా లేదా కీలకమైన పాత్రలో తలపడనుండటం ఇదే తొలిసారి కావడం విశేషం. తెరపై రజినీకాంత్ (ముత్తువేల్ పాండియన్) మరియు ఎస్.జే. సూర్య (బోధి) మధ్య వచ్చే సన్నివేశాలు నూతన అనుభూతిని పంచుతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# రేసింగ్ ట్రాక్‌పై అజిత్ కుమార్ పోరాటం..

# 'గ్లాడియేటర్స్' ట్రైలర్ విడుదల!




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ సినిమాలతో పాటు మోటార్ రేసింగ్‌పై తనకున్న అంకితభావాన్ని చాటుతూ తెరకెక్కించిన స్పెషల్ డాక్యుమెంటరీ 'గ్లాడియేటర్స్' ట్రైలర్ తాజాగా విడుదలయింది. రేసింగ్ ట్రాక్‌పై తలపడే వేగం, ఛాలెంజ్‌లను ఎదుర్కొనే గట్స్, తెరవెనుక ఆయన పడిన కష్టం, సవాళ్లు మరియు విజయాలను ఈ డాక్యుమెంటరీ కళ్లకు కట్టనుంది. దర్శకుడు ఎ.ఎల్. విజయ్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, షాలిని అజిత్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేవలం సినిమాలే కాకుండా ప్రొఫెషనల్ మోటార్ రేసింగ్‌లో అజిత్ సాగిస్తున్న ప్రయాణాన్ని, ఆయన పడే తపనను ఈ డాక్యుమెంటరీ ద్వారా చూపించనున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ అజిత్ ఫ్యాన్స్‌తో పాటు సినీ అభిమానులలో భారీ అంచనాలను పెంచేసింది.

# 'సమవర్తి' టీజర్ రిలీజ్




వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'సమవర్తి'. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది.

ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో 'మహాదేవ్' అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే "ఈసారి మిస్ అవ్వదు" అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి. అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com